క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని టౌన్–1 సెక్షన్‌లో ఉన్న దానవాయిగూడెం 33/11, గాంధీచౌక్ 33/11 పరిధిలో గల 33 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ మౌల్విక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దానవాయిగూడెం, జైల్ రోడ్, సారథినగర్, వెంకటేశ్వరనగర్, పద్మావతినగర్, జూబ్లీక్లబ్ రోడ్, జహీర్‌పుర తండా, పీఎస్ఆర్ రోడ్, హనుమాన్ టెంపుల్ రోడ్, పంపింగ్‌వెల్ మెయిన్ రోడ్, రంగనాయకుల గుట్ట, మోహన్ రోడ్ మోతీనగర్, వాసవీ ఫంక్షన్‌హాల్, గోల్డ్ కాంప్లెక్స్, త్రీటౌన్ పోలీస్ స్టేషన్, మూడు బొమ్మల ప్రాంతం, గాంధీనగర్, గ్రంథాలయం లైన్, సుందరయ్యనగర్, ప్రకాష్‌నగర్, బోస్ బొమ్మ సెంటర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

రేపు కైట్స్ అకాడమీలో సదస్సు

ఖమ్మం సహకారనగర్: గురుకుల టీచర్స్ పరీక్ష రాసేందుకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ఈనెల 24వ తేదీన ఉదయం 10 గంటలకు తమ అకాడమిలో సదస్సు నిర్వహిస్తున్నట్లు కైట్స్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల పరీక్షలు రాయాలనుకునే అభ్యర్థులు తమ సందేహాలు నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ సదస్సులో రాష్ట్రస్థాయి ఫ్యాకల్టీలు వెంకట్రాజు, రత్తయ్య, నాగార్జున తదితరులు పాల్గొంటారన్నారు.

నివాళి..

తిరుమలాయపాలెం: కుటుంబ కలహాలతో ఆత్మహత్యకు పాల్పడిన మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన తాతా ఆదిత్యను శనివారం పిండిప్రోలు తీసుకొచ్చారు. ఈమేరకు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆదిత్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శ్రీను, నాయకులు పద్మనాభుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ శనివారం పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన 40 కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయమందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, ఎంపీపీ రమ్య, ఆయా పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ఖమ్మంగాంధీచౌక్: వైశాఖ మాసం అక్షయ తృతీయ సందర్భంగా ఖమ్మం నగరంలోని హర్కారా బావి సెంటర్‌లో శనివారం శ్రీ స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. సేవా సమితి కార్యదర్శి పెనుగొండ శ్రీనివాసరావు, జయ దంపతుల కుమారుడు కౌశిక్, నిఖిత మొదటి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, పల్లా లింగయ్య, సూరినేటి మల్లేశం, జంగిలి రమణ, సోమారపు సుధీర్‌కుమార్, బజ్జూరి రమణా రెడ్డి, పులిపాటి సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	దసరా
వినోద	విరుపాక్ష
సాయిరాం	కిసీ కా బాయ్ కిసీ కీ జాన్
ఆదిత్య	బలగం
శ్రీనివాస	రావణాసుర
సుందర్	విడుదల

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	16	బచ్చలికూర	2
వంకాయ	26		10
బెండకాయ	20	పాలకూర	3
పచ్చిమిర్చి	36		10
కాకర	40	చుక్కకూర	2
సోర కాయ	16		10
బీర	50	తోటకూర	2
దొండ	18		10
పొట్లకాయ	40	గోంగూర	2
చిక్కుడు	70		10
గోరుచిక్కుడు	40	మెంతికూర	5
క్యాబేజీ	18		20
క్యాలీఫ్లవర్	25	కొత్తిమీర	1
ఆలుగడ్డ	22		15
చామగడ్డ	50	పుదీన	1
క్యారెట్	30		15
క్యాప్సికం	56	-ఖమ్మం వ్యవసాయం	



జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన రంజాన్ వేడుకలు ఆనందాలను పంచాయి. శుక్రవారం రాత్రి నెలవంక కనిపించటంతో శనివారం ముస్లింలు రంజాన్ వేడుకలను భక్తి శ్రద్ధలతో, సంప్రదాయ పద్ధతుల్లో ఘనంగా జరుపుకున్నారు. దాన, ధర్మాలను పంచటంతో పాటు కులమతాలకు అతీతంగా సేమియాలను, స్వీట్లను పంచారు. ముస్లింలు ఈద్ ముబారక్ చెప్పుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. ఈద్గాల్లో మత పెద్దలు పండుగ ప్రత్యేకత, మత సామరస్యం, ప్రేమ, కరుణ, దానం వంటి గుణాలపై వివరించి నమాజ్ చేశారు. నిరుపేదలకు దుస్తులు, నగదు, మజ్జిగ, మంచినీరు పంపిణీ వంటి కార్యక్రమాలను పలు స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్

ప్రేమ, కరుణకు ప్రతీక 'రంజాన్'



ఖమ్మంగాంధీచౌక్: గాంధీచౌక్ రహదారిపై ప్రార్థన చేస్తున్న ముస్లింలు



ఖమ్మంగాంధీచౌక్: ఈద్గాలో రంజాన్‌ను ఉద్దేశించి మాట్లాడుతున్న మహ్మద్ రజా ఉస్సేన్




బందోబస్తును పర్యవేక్షిస్తున్నపోలీస్ అధికారులు



తిరుమలాయపాలెం: జింకలగూడెం ఈద్గా వద్ద ప్రార్థన నిర్వహిస్తున్న ముస్లింలు



సేమియా పాయసం పంపిణీ చేస్తున్న దృశ్యం



గొల్లగూడెం ఈద్గాలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు



కూసుమంచి: గట్టుసింగారంలో ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న ముస్లింలు



ఖమ్మంగాంధీచౌక్: నమాజ్ చేస్తున్న ముస్లింలు



ఖమ్మంరూరల్: ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న తమ్మినేని వీరభద్రం



నేలకొండపల్లి: బోదులబండ ఈద్గా వద్ద నమాజ్‌లో పాల్గొన్న ముస్లింలు



ఖమ్మంగాంధీచౌక్: పేద ముస్లింలకు నగదును దానం చేస్తున్న ముస్లింలు



రఘునాథపాలెం: దుస్తులు పంపిణీ చేస్తున్న అమ్మ ఫౌండేషన్ క్రీస్తు కృప యువజన సంఘం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహాసేన బాధ్యులు

ఘనంగా బుర్హానుద్దిన్ అల్లియా ఉర్సు..

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం బురాన్‌పురంలోని సయ్యద్ బుర్హానుద్దిన్ అల్లియా రహ్మతుల్ అలై ఉర్సును శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది రంజాన్ పర్వదినాన దర్గా నిర్వాహకులు ఉర్సును నిర్వహిస్తారు. ఉదయం అల్లియా సమాధిపై గలఫ్ తొడగడంతో పాటు గంధంచల్లి పూలను చల్లి రాత్రి ప్రత్యేక ఖవాలీ ఏర్పాటు చేశారు. ఈక్రమంలో ముస్లిం పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేయగా.. భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సదర్ సయ్యద్ మహబూబ్‌అలీ, సయ్యద్ షా, సల్మాన్ అహ్మద్, హుస్సైనీ చిస్తీ ఖాద్రి కమాలి తదితరులు పాల్గొన్నారు.



ప్రార్థన చేస్తున్న ముస్లిం పెద్దలు

ఉద్యోగ నియామకాల్లో ప్రభుత్వాలు విఫలం

ఖమ్మం సహకారనగర్/రఘునాథపాలెం/కామేపల్లి (కారేపల్లి)/నేలకొండపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ నియమకాలు చేపట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్ ఆరోపించారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అదేవిధంగా రఘునాథపాలెం, చింతగుర్తి, రేగులతండా తదితల గ్రామాల్లో పర్యటించి విస్తృత ప్రచారం చేశారు. మోదీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, కేసీఆర్ ఇంటికో ఉద్యోగం ఇస్తామని నమ్మబలికి నిరుద్యోగులను మోసగించాలని ఆరోపించారు. ఈ నెల 24వ తేదీన నగరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరుద్యోగ నిరసన ర్యాలీకి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాజరవుతున్నారని, ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా కామేపల్లి మండలం పాతలింగాలలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో జెడ్పీటీసీ బాణోత వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్, మండల కమిటీ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి మాట్లాడుతూ.. నిరుద్యోగ నిరసన దీక్షకు యువత, కాంగ్రెస్ కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు దమ్మాలపాటి సత్యనారాయణ, రాంరెడ్డి జగన్నాధ రెడ్డి, మద్దినేని రమేష్, మాలోత్ రాంచందర్, ధరావత్ బాలు, గుజ్జర్లపూడి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. అంతేకాక నేలకొండపల్లి మండలంలోని బోదులబండ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈనెల 24న పొన్నెకల్లు నుంచి ఖమ్మంకు వేలాది మంది కార్యకర్తల నడుమ బైక్ ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో నేలకొండపల్లి సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపీటీసీలు బొడ్డు బొందయ్య, కట్టికోల సుధాకర్, నాయకులు బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కట్టికోల నాగేశ్వరరావు, యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాథ్, సూరేపల్లి రవి, జిల్లపల్లి నాగేశ్వరరావు, నాగార్జున, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



కామేపల్లిలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్

ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలి



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ శ్రీవిద్య

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్(ఐఎన్‌టీఎస్ఓ) జాతీయ స్థాయి పరీక్షా ఫైనల్ ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చగా బహుమతులు అందించి, అభినందించి మాట్లాడారు. పి.కృతి, శ్రీ, ముత్యాల అఖిలేష్‌లకు ల్యాప్‌టాప్‌లు, ఆరుగురు విద్యార్థులు మొదటి బహుమతిగా ట్యాబ్‌లు, గోల్డ్‌మెడల్స్ సొంతం చేసుకున్నారని, వారిలో కందిమళ్ల జోషిత, శ్రేయష్ గుప్త, ఆకారపు సాయి మహేష్, పిల్లి శ్రీహస్య, మనోజ్ఞ, వనపర్తి కీర్తి ఉన్నారన్నారు. కార్యక్రమంలో డీజీఎం చేతన్ మాథూర్, ఆర్ఐ జయప్రకాష్, ప్రిన్సిపాళ్లు టీఎల్ఎన్ శర్మ, మురళీమోహన ఏడుకొండలు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో పోరాడుదాం



సమావేశంలో మాట్లాడుతున్న రామయ్య

ఖమ్మంమయూరిసెంటర్: మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాడాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య అన్నారు. శనివారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో కంకణాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఐఎఫ్‌టీయూ ఖమ్మం ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల రక్తతర్పణం ద్వారా వారి హక్కులను సాధించుకున్న రోజు మేడే అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల అమలు వెంటనే నిలిపివేయాలని, కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మేడే సందర్భంగా నగరంలో 20 సెంటర్లలో మేడే జెండాలు ఎగురవేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ ఖమ్మం ఏరియా కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్, నాయకులు బొమ్మకంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మార్క్సిజాన్ని విస్తృతపరిచిన లెనిన్

ఖమ్మంమయూరిసెంటర్: కారల్ మార్క్స్ అందించిన మార్క్సిజం సిద్ధాంతాన్ని విస్తృత పరిచిన లెనిన్ నిత్యస్మరణీయుడని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు యత్నిస్తున్న వారిని అడ్డుకోవాలన్న లెనిన్ సూత్రాన్ని అందరూ మననం చేసుకోవాలని సూచించారు. లెనిన్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పోటు ప్రసాద్, రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో వెంకటేశ్వరరావు లెనిన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాక వారు మాట్లాడారు. మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా విప్లవ పార్టీలు ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కమ్యూనిస్టులకు మద్దతు పెరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, ప్రజాపంథా పార్టీ జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, మనోహర్‌రాజు, జి.రామయ్య, మలీదు నాగేశ్వరరావు, బి.ఝాన్సీ, ఆవుల మంగతాయి, కె.శ్రీనివాస్, ఆజాద్, చందు, సీపీఐ నాయకులు దండి సురేష్, జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రా బాబు, లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, శింగు నర్సింహారావు, పోటు కళావతి, సీహెచ్.సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.



లెనిన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజాపంథా నాయకులు

దళితరత్న అవార్డు గ్రహీతకు సన్మానం



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న మంత్రి పువ్వాడ

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంమామిళ్లగూడెం: దళిత రత్న అవార్డు అందుకున్న మాదిగ హక్కుల దండోర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్ శనివారం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను వీడీవోస్ కాలనీలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు శ్రీనివాస్‌ను మంత్రి అభినందించి శాలువా కప్పి సన్మానించారు. తనకు ఈ అవార్డు అందించిన సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడకు కృతజ్ఞతలు శ్రీనివాస్ తెలిపాడు. మాదిగ హక్కుల దండోరా జిల్లా కమిటీ నాయకులు గొల్లమందల నరసింహారావు, కనకపూడి వీరస్వామి, కోటేశ్వరరావు, శ్రీను, వెంకయ్య, నరేష్ పాల్గొన్నారు.

ఉపసంహరించుకోవాలి

ఖమ్మంమయూరిసెంటర్: శాస్త్రీయ ఆలోచనలను అణచివేసే కుట్రలో భాగంగా పాఠ్యాంశాల హేతుబద్ధీకరణలో పదో తరగతి సైన్స్ పుస్తకంలోని డార్విన్ సిద్ధాంతం తొలగింపును వెంటనే ఉపసంహరించుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వాస్తవాలను విద్యార్థులకు అందించే శారీరక పరిణామ సిద్ధాంతాన్ని తొలగించడాన్ని అభ్యంతరం తెలుపుతూ 1800 మందికి పైగా శాస్త్రవేత్తలు, సైన్స్ అధ్యాపకులు, మేధావులు ప్రభుత్వానికి బహిరంగ లేఖ రాశారని వివరించారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంరూరల్: ఈదురుగాలులు, అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత ప్రగతిశీల రైతుసంఘం (ఏఐపీకేఎస్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌టీపీ నాయకుడు నంద్యాల రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సాయిగణేష్‌నగర్‌లోని వైఎస్సార్‌టీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రవీందర్‌రెడ్డి మాట్లాడారు. మార్కెట్‌యార్డుకు, ఐకేపీ కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం వర్షానికి తడిసిపోయిందన్నారు. అనేక మండలాల్లో వరి, మొక్కజొన్న, మిర్చి పంటలు కల్లాల్లో తడిసాయన్నారు. పంట దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.10వేల నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జి.రామయ్య, కె.శ్రీనివాస్, ఝాన్సీ, ఆవుల మంగతాయి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆవుల వెంకటేశ్వర్లు

పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విద్యావేత్తలు, కవులు, రచయితలు

ఖమ్మంగాంధీచౌక్: ఉపాధ్యాయుడు, రచయిత కన్నెగంటి వెంకటయ్య రచించిన 'చిటికెలు'బాలల గేయం పుస్తకాన్ని శనివారం ఖమ్మం నగరంలోని న్యూవిజన్ కళాశాలలో ప్రముఖ విద్యావేత్త పిల్లలమర్రి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షతన పుస్తకావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు తన వృత్తిని బహుముఖంగా నిర్వర్తిస్తే విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయొచ్చని, గొప్ప గాయకుడిగా ఆయన తన ప్రస్థానాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు మేడగాని శేషగిరి, కవి, రచయితలు వురిమళ్ల సునంద, నామా పురుషోత్తం, నారపోగు సుధాకర్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, అట్లూరి వెంకటరమణ, దేవేంద్ర, కపిల రాంకుమార్, కోంద్రు బ్రహ్మం, కొమ్మవరపు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు

నేలకొండపల్లి: ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం పంచాయతీ కి ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు ప్రత్యేక ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.10 లక్షలు నిధులు మంజూరు చేశారు. సర్పంచ్ దండా పుల్లయ్య కోరిక మేరకు సీసీ రహదారుల నిర్మాణానికి ఎంపీ నామా నిధులు శుక్రవారం మంజూరు చేయించారు. కుమ్మరి వీరభద్రం ఇంటి నుంచి నూకమళ్ల వీరస్వామి ఇంటి వరకు సీసీ రహదారికి రూ.3 లక్షలు, వడ్లమూడి పిచ్చయ్య ఇంటి నుంచి కొలికపొంగు వెంకటేశ్వర్లు ఇంటి వరకు రూ.2 లక్షలు, నూకమళ్ల ఉప్పయ్య ఇంటి నుంచి సాయిబాబా దేవాలయం వరకు రూ.1.80 లక్షలు, నూకమళ్ల పుల్లయ్య ఇంటి నుంచి కుమ్మరి గోపాల్ ఇంటి వరకు రూ. 3.20 లక్షలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

రఘునాథపాలెం: రఘునాథపాలెంలో చావా బోసు బాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ట్రస్ట్ బాధ్యులు విద్యాధరి, భావన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ సెంటర్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరికాయలు కొడితే కష్టాలు తీరుతాయా?

కూసుమంచి: ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్యేలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొబ్బరి కాయలు కొట్టగానే రైతుల సమస్యలు తీరుతాయా అని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం మండలంలోని పాలేరులో ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రం తెరచినా కొనుగోళ్లు చేపట్టకపోవటంతో అక్కడే ఉన్న ఐకేపీ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. తహసీల్దార్ మీనన్‌తో మాట్లాడి సమస్యను వివరించారు. ఎమ్మెల్యేలు, మిల్లర్లు కుమ్మక్కై రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అధికారులు కొనుగోళ్లు వేగవంతం చేయకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం రైతులతో కలిసి కొంత ధాన్యాన్ని దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్‌రెడ్డి, అధికార ప్రతినిధి రామ్మోహన్ రెడ్డి, కార్యదర్శి హటియా నాయక్, మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, రవి, ప్రభాకర్, వెంకన్న, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



ధాన్యాన్ని దహనం చేసి నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు, రైతులు

రాస్తారోకో..

పాలేరులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ శనివారం కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాదవీరెడ్డి ఆధ్వార్యన పలువురు రైతులు ఖమ్మం -సూర్యాపేట రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సీపీఎం నాయకులు సందర్శించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతులకు ఇబ్బందులు..

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు అన్నారు. శనివారం పాలేరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన కిసాన్ ఖేత్ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్‌తో కలిసి పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ ఖేత్ ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి రమేష్‌రెడ్డి, నాయకులు ఎడవెల్లి రాంరెడ్డి, దాసరి వెంకన్న, పెండ్ర అంజయ్య, రమణారెడ్డి, కోంట్యానాయక్, బుంగానాయక్ తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు